ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, న్యూజిలాండ్ మధ్య ఉచిత వాణిజ్య ఒప్పందం అక్టోబర్ 20వ తేదీ నుంచి అమల్లోకి రానుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు.

2. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మాదకద్రవ్యాల వ్యతిరేక టాస్క్ ఫోర్స్ అధిపతుల 3వ జాతీయ సదస్సును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

3. తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరుగుతున్న ఆసియా గేమ్స్ లో భారత షూటర్లు ఈరోజు మరో మూడు పతకాలను సాధించారు.

**EVE INDIA - NEW ZEALAND FTA**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది అక్టోబర్ 20వ తేదీ నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య ఉచిత వాణిజ్య ఒప్పందం అమల్లోకి రానుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి అయ్యే వస్తువులకు 100 శాతం పన్ను మినహాయింపు లభిస్తుందని తెలిపారు. రాబోయే నాలుగైదేళ్లలో

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 35 వేల కోట్ల రూపాయల కు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ఒప్పందం కింద న్యూజిలాండ్ భారత్‌లో 2 లక్షల కోట్ల రూపాయల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెట్టేందుకు అంగీకరించిందని గోయల్ తెలిపారు.

బైట్ ... పీయూష్ గోయల్, కేంద్ర మంత్రి

NSD

**SHAH-ANTF**

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మాదకద్రవ్యాల వ్యతిరేక టాస్క్ ఫోర్స్ (ANTF) అధిపతుల 3వ జాతీయ సదస్సును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో NCB ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో మత్తుపదార్థాల రహిత భారత్ నిర్మాణంపై చర్చిస్తారు. ఈ సందర్భంగా లక్నో, డెహ్రాడూన్‌లలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో నూతన కాంప్లెక్స్‌లకు హోంమంత్రి శంకుస్థాపన చేయడంతో పాటు డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన పెంచే టీవీ ప్రకటనలను విడుదల చేస్తారు.

NSD

**DEFENCE CONTRACT**

టి-72, టి-90 ట్యాంకులకు అవసరమైన 'ఆక్సిలరీ పవర్ యూనిట్ల' సేకరణ కోసం రక్షణ మంత్రిత్వ శాఖ 'ఆక్యురేట్ ఇండస్ట్రియల్ కంట్రోల్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థతో 586 కోట్ల రూపాయల ఒప్పందం కుదుర్చుకుంది. న్యూఢిల్లీలో రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ ఏపీయూలు ఇండియన్ ఆర్మీ మెకనైజ్డ్ విభాగాల కార్యాచరణ సామర్థ్యాన్ని, సిద్ధతను మరింత బలోపేతం చేస్తాయని రక్షణ శాఖ పేర్కొంది.

NSD

**INDIA - CANADA**

భారత్, కెనడా దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలు చేసేందుకు చర్చలను వేగవంతం చేయా లని ఇరుదేశాలు అంగీకరించాయి. ఇందులో భాగంగా తదుపరి

విడత చర్చలు ఈ ఏడాది అక్టోబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడిస్తూ ... రాబోయే 90 రోజులు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలలో అత్యంత కీలకమైన కాలంగా మారనున్నాయని పేర్కొన్నారు. గత వారం ముంబైలో కెనడా వాణిజ్య శాఖ మంత్రితో జరిగిన ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందపు 4వ విడత చర్చలలో ఇరుదేశాల మధ్య చర్చల వేగాన్ని పెంచాలని నిర్ణయించినట్లు పీయూష్ గోయల్ వెల్లడించారు.

NSD

**NHAI - NEW GUIDLINES**

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హై-స్పీడ్ యాక్సెస్ నియంత్రణ జాతీయ రహదారుల ప్రణాళిక, రూపకల్పన కోసం నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. రాబోయే 4, 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ , బ్రౌన్ ఫీల్డ్ హై-స్పీడ్ నేషనల్ హైవే ప్రాజెక్టులన్నింటికీ ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయని రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రాజెక్టు నివేదికల తయారీలో ఒకే విధమైన సాంకేతిక ప్రమాణాలను తీసుకురావడం , రహదారి భద్రతను బలోపేతం చేయడం, రహదారుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం ఈ మార్గదర్శకాల ప్రధాన లక్ష్యం. 'వికసిత్ భారత్ 2047' విజన్‌లో భాగంగా 50 వేల కిలో మీటర్ల మేర హై-స్పీడ్ కారిడార్లను అభివృద్ధి చేసి , రవాణా రంగాన్ని వేగవంతం చేయడంతో పాటు సరుకు రవాణ వ్యయాన్ని తగ్గించే దిశగా ఈ చర్యలు దోహదపడతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**NADDA - ENDOSCOPY SYSTEM**

క్యాన్సర్ వంటి క్లిష్టమైన వ్యాధుల ముందస్తు గుర్తింపులో ఉపయోగించే ఆధునిక వైద్య విధానం ఎండోస్కోపీ సిస్టమ్ ను ఫుజిఫిల్మ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కోజి వాడా నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఎయిమ్స్ ఆసుపత్రికి అందజేసింది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాను ఈ బృందం కలిసింది. స్వదేశీ పరిజ్ఞానంతో భారత్‌లో

తయారైన మొదటి ఎండోస్కోపీ సిస్టమ్‌ను ఎయిమ్స్ కు అందజేసినందుకు ఫుజిఫిల్మ్ ఇండియా బృందాన్ని కేంద్ర మంత్రి అభినందించారు.

NSD

**AYUSH - AYURVEDA DAY**

ఈనెల 23న జరగనున్న 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున ప్రజా భాగస్వామ్యం వ్యక్తమవుతోందని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆరోగ్యకరమైన రేపటి కోసం అనే ఇతివృత్తంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 30 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లో 9 వేల 700కి పైగా కార్యక్రమాలు చేపట్టగా , ఆయుర్వేద దినోత్సవ అధికారిక వెబ్‌సైట్ ద్వారా 3 లక్షలకు పైగా నమోదయ్యారు. అంతేకాకుండా, ఆయుర్వేద దినోత్సవం 2026 మైక్రోసైట్ ద్వారా సుమారు 89 లక్షల మంది పౌరులు ఆయుర్వేదానికి మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఈ ప్రచారంలో ముందున్నాయి. ప్రజల భాగస్వామ్యం , నమోదు, కార్యక్రమాల వివరాల కోసం ఒక డిజిటల్ వేదికను అందుబాటులోకి తెచ్చారు. భారత్‌లోనే కాకుండా బ్రిటన్ , అమెరికా, ఆస్ట్రేలియా, స్పెయిన్, ఆఫ్ఘనిస్థాన్ సహా 10 దేశాలు , ప్రాంతాల నుంచి 19 వందల మందికి పైగా ఇందులో భాగస్వాములయ్యారు. ఇది ప్రపంచస్థాయిలో ఆయుర్వేదానికి పెరుగుతున్న ప్రాధాన్యతను చాటి చెబుతోంది.

NSD

**BJP CONGRESS**

మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ - కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కమ్యూనిజం కంటే హిందూ జాతీయవాదమే పెద్ద ముప్పు అని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భావించారని హమీద్ అన్సారీ వ్యాఖ్యానించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వామపక్షాల వైపు మళ్లి, కమ్యూనిస్ట్ సిద్ధాంతాల ప్రభావంలో కూరుకుపోయిందని సుధాన్షు త్రివేది విమర్శించారు.

NSD

## RUSSIA-ELECTIONS RESULT

రష్యా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన అధికార యునైటెడ్ రష్యా పార్టీ ఆధిక్యంలో కొనసాగుతోంది. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం... యునైటెడ్ రష్యా పార్టీ ఇప్పటి వరకు 57.5 శాతం ఓట్లను కైవసం చేసుకోగా, మొత్తం ఓటింగ్ శాతం 56.66గా నమోదైంది. ఉక్రెయిన్‌తో యుద్ధం, డ్రోన్ దాడుల తీవ్రత నడుమ సాగిన ఈ ఎన్నికల పూర్తి ఫలితాలు ఈనెల 25 నాటికి వెలువడనున్నాయి.

NSD

## IMD WEATHER DAY

తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్య మహారాష్ట్రలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రేపటి వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అండమాన్ సముద్రం, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ హెచ్చరించింది.

NSD

## ASIAN GAMES-SHOOTING-TALLY

జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరుగుతున్న ఆసియా గేమ్స్‌లో భారత షూటర్లు ఈరోజు మరో మూడు పతకాలను సాధించారు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో హిమాన్షు ధిల్లాన్ రజత పతకం సాధించగా , రుద్రాంక్ష్ పాటిల్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే , పురుషుల టీమ్ ఈవెంట్‌లోనూ భారత జట్టు రజత పతకాన్ని గెలుచుకుంది. నిన్న జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో ఎలవెనిల్ వలరివన్ రజతం సాధించగా, మహిళల టీమ్ ఈవెంట్‌లోనూ భారత్‌కు రజత పతకం దక్కిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటి వరకు షూటింగ్ విభాగంలోనే భారత్ 4 రజతాలు, 1 కాంస్యంతో కలిపి మొత్తం 5 పతకాలను సాధించింది. మరోవైపు మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ 60 కేజీల

విభాగంలో సుచికా తరియాల్ కాంస్య పతకం సాధించి , ఆసియా క్రీడల ఎమ్ఎమ్ఏ విభాగంలో భారత్ తరఫున పతకం గెలిచిన తొలి అథ్లెట్‌గా చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం పతకాల పట్టికలో భారత్ 4 రజతాలు, 2 కాంస్యాలతో మొత్తం 6 పతకాలతో 12వ స్థానంలో కొనసాగుతోంది.

NSD

**SANJIO EP-I 21.09.2026**

**EVE INDIA - NEW ZEALAND FTA**

India and New Zealand Free Trade Agreement (FTA) will come into force from 20th of October this year, on the occasion of Vijay Dashami. Addressing a press conference in New Delhi today, Commerce and Industry Minister Piyush Goyal said that the agreement will provide duty-free access for 100 per cent of Indian exports to New Zealand. He said, the strategic partnerships reflects the shared ambition to deepen this cooperation and aspirational goal of doubling bilateral trade in goods and services to almost 35 thousand crore rupees in the next 4 to 5 years. The Minister said, the entry into force of the India-New Zealand Free Trade Agreement will translate this goal into concrete economic outcomes.

(**Byte - Piyush Goyal)**

Mr Goyal said, this agreement will greatly benefit India's MSMEs, farmers, handicraft and handloom artisans and will create new employment opportunities. He said, New Zealand have committed to invest two lakh crore rupees in India as Foreign Direct Investment (FDI) under the FTA.

(**Byte - Piyush Goyal)**

The agreement will open new opportunities for Indian exports including textiles and apparel, leather and footwear, engineering goods, pharmaceuticals, agriculture and processed food products. At the same time, New Zealand will gain enhanced and access to the Indian market for products including wood, wool, sheep meat, and raw leather hides. The Agreement also creates new opportunities in services, investment and professional, student and youth mobility, including enhanced pathways for Indian professionals and students. India and New Zealand share longstanding and close relations, anchored in strong people-to-people ties and expanding cooperation across trade and investment, agriculture, education, sports, technology and other areas. The FTA represents a significant step in further strengthening these ties and creating new

opportunities for businesses and communities in both countries.

**<><>DIPENDRA/1538**

**GAURAV EP-I 21.09.2026**

**DEFENCE CONTRACT**

The Defence Ministry today signed a contract with Accurate Industrial Controls Private Limited in New Delhi to procure Auxiliary Power Units (APUs) for T-72 and T-90 Tanks at a cost of 586 crore rupees. The contract was signed in presence of Defence Secretary Rajesh Kumar Singh. The Ministry said that the APU is an alternate source for generation of electric power for fire control system, firing circuit, gun stabilisation system and other ancillaries of the tank. The induction of indigenously developed APUs will further strengthen the operational readiness, reliability and sustainability of the Indian Army's Mechanised Formations. It added that this procurement is a significant step towards indigenisation of critical sub-systems of Armoured Platforms and demonstrates industry led research and development (Make-II). This also shows the effectiveness of the mechanism in translating indigenous innovation into production and induction.

**GAURAV DP-1 21.09.2026**

**SHAH-ANTF**

Union Home Minister Amit Shah will inaugurate the Third National Conference of Anti-Narcotics Task Force (ANTF) Heads of States and Union Territories in New Delhi tomorrow. The two days conference, which will be organised by the Narcotics Control Bureau (NCB), will serve as a powerful platform to safeguard future generations from the menace of drugs. Based on the theme 'United Resolve, Shared Responsibility, the Conference will discuss the role of the ANTFs in attaining the envisaged vision of Narcotics Control (2026-2029). The Ministry of Home Affairs said, during the event Mr. Shah will release Television Commercials (TVCs) to spread awareness amongst people about drug abuse. It was informed that the home minister will also lay the foundation stones for the new complexes of Narcotics Control Bureau (NCB) Zones in Lucknow and Dehradun. The Ministry also highlighted that the two-day conference will be attended by the Heads of ANTFs from 36 States and Union Territories, along with representatives from other concerned government departments and stakeholders. The conference will also strive to bring a future-ready partnership between NCB and State/UT ANTFS to fight against drug abuse to realise the vision of a

drug-free India.

**GAURAV DP-I 21.09.2026**

**BJP CONGRESS**

The BJP today slammed the Congress over a recent remark by former Vice President Hamid Ansari. Addressing a press conference at the party headquarters, BJP spokesperson Sudhanshu Trivedi claimed that Mr Ansari had quoted a book written in 2019, which states that former Prime Minister Jawaharlal Nehru considered Hindu nationalism a greater threat than communism. Mr Trivedi alleged that the Congress today has moved towards the left and is deeply influenced by communist ideology. He added that the former Vice President's remarks reflect the mindset of the Congress.

**(S/B: Sudhanshu Trivedi)**

**<><>ABHINAV/ANKIT/1303 HRS**

**GAURAV DP-II 21.09.2026**

**RUSSIA-ELECTIONS RESULT**

Russia’s ruling United Russia party has taken the lead in the country’s parliamentary election, according to preliminary results released by the Central Election Commission. The party secured about 57.5 percent of the vote, while overall turnout stood at 56.66 percent. Final results are expected by September 25. United Russia party won 324 seats in the previous election. The election took place amid the ongoing conflict with Ukraine and a major overnight drone attack launched by Kyiv. Russian officials said more than 1,900 drones were involved, killing at least two people and damaging an oil refinery.

**<><><>SHIWAM/PTI/1245 HRS**

**SANJIO EP-I 21.09.2026**

**NADDA - ENDOSCOPY SYSTEM**

A delegation from FUJIFILM India, led by Managing Director, FUJIFILM India, Koji Wada today called on Union Minister of Health and Family Welfare J P Nadda in New Delhi. During the interaction, Mr Nadda appreciated FUJIFILM India for dedicating its first serial-numbered Made in India, Endoscopy System to the nation through AIIMS, New Delhi. The delegation highlighted the growing role of advanced medical technologies, including flexible endoscopy and minimally invasive treatment, while supporting improved patient outcomes and shorter recovery periods. The potential of such technologies in the diagnosis and management of

complex conditions, including pancreatic cancer, was also discussed. The interaction underscored the shared commitment towards strengthening India’s healthcare ecosystem through innovation, advanced medical technology and indigenous manufacturing, in line with the vision of Make In India.

**<><>DIPENDRA/1617**

**SANJIO EP-I 21.09.2026**

**NHAI - NEW GUIDLINES**

The National Highways Authority of India has released new guidelines for the planning and designing of High-Speed Access controlled National Highways. The Ministry of Road Transport and Highways said that the guidelines will apply to all upcoming 4 and 6 lane Greenfield and Brownfield High-speed access controlled National Highways. The guidelines seek to bring uniformity in standards for preparation of Detailed Project Reports of high-speed National Highway corridors. It will also bring greater consistency in technical standards, strengthen road safety, improve operational efficiency across the National Highway network. The Ministry said that the guidelines are aligned with the government'ls long-term strategic roadmap which envisages the development of 50 thousand kilometres of access-controlled High-Speed Corridors under Viksit Bharat 2047, boosting connectivity and reducing logistics costs.

**<><>SAUMYA/DIPENDRA/1746**

**SANJIO EP-I 21.09.2026**

**AYUSH - AYURVEDA DAY**

The 11th Ayurveda Day will be celebrated on 23rd September, a nationwide public participation has gathered momentum under the theme 'Ayurveda for a Healthier Tomorrow'. The Ministry of Ayush informed that more than nine thousand seven hundred activities have been reported across 30 States and Union Territories, with over 3 lakh participants registered through the official Ayurveda Day website. Around 89 lakh citizens have also pledged their support for Ayurveda through the Ayurveda Day 2026 microsite.

The Ayurveda Ministry said that states including Uttar Pradesh, Maharashtra, Madhya Pradesh and Chhattisgarh have recorded substantial participation, reflecting the extensive engagement of States and Union Territories in the nationwide observance. It said that the Ayurveda Day 2026 microsite, available at ayurvedaday.org.in, serves as a digital platform

for citizen participation, registration and reporting of activities being organised as part of the nationwide celebrations. These initiatives are bringing together citizens, educational institutions, communities and various organisations through awareness, wellness and engagement activities, providing opportunities for wider public participation in the Ayurveda Day celebrations.

The 11th Ayurveda Day 2026 has also witnessed participation beyond India, with activities reported from 10 countries and territories and involving more than one thousand nine hundred participants. The participating countries and territories include the British Indian Ocean Territory, the United Kingdom, Afghanistan, Bulgaria, Spain, Algeria, Australia, Denmark, Iceland and the United States of America. The international participation reflects the growing outreach of Ayurveda Day and the involvement of communities, institutions and organisations beyond India in activities centred on Ayurveda awareness, wellness and public engagement.

**<><>NITIKA/ANUPAM/1800**

**SANJIO EP-I 21.09.2026**

**INDIA - CANADA**

India and Canada have agreed to fast-track negotiations for a Comprehensive Economic Partnership Agreement (CEPA), with the next round of talks set to commence 5th October. Union Commerce and Industry Minister Piyush Goyal said that the next 90 days could be a defining period in bilateral relations. Mr Goyal said that the fourth round of negotiations for the proposed trade agreement with his Canadian counterpart was held in Mumbai last week. The Minister said that during the meeting both countries had decided to accelerate the pace of negotiations.

**<><>DIPENDRA/1756**

**GAURAV DP-I 21.09.2026**

**IMD WEATHER DAY**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andaman and Nicobar Islands, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana for today. According to IMD, similar weather conditions are also likely to prevail over Coastal Andhra Pradesh, Chhattisgarh, Karnataka and Madhya Maharashtra during the next two to three days. The Weather Department has also predicted thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, Karnataka,

Jharkhand, Odisha, Rayalaseema, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana till 22nd of this month. The IMD has advised fishermen not to venture into the Andaman Sea today, and into the east-central and adjoining north-eastern Bay of Bengal till tomorrow.

**SANJIO EP-II 21.09.2026**

**ASIAN GAMES-SHOOTING-TALLY**

India won three medals in Shooting at the Asian Games in Aichi-Nagoya, Japan today. In the men's 10 meter air rifle individual event, Himanshu Dhillon won the silver medal, while Rudranksh Patil secured the bronze. India also bagged a silver medal in the men's team event of the same competition. Yesterday, Elavenil Valarivan won the silver medal in the women's individual 10 meter air rifle event. India also bagged a silver medal in the women's team event of the same competition. With this, India has won a total of five medals in Shooting so far, including four silver and one bronze. Suchika Tariyal has become the first athlete from the country to win a medal in Mixed Martial Arts (MMA). Suchika secured the bronze medal in the 60 kg category. In the medal tally, India is currently in 12th place with a total of six medals, including four silver and two bronze.

**<<>> PARAS/HINDI SPORTS/1805**